ఆంధ్రప్రభ

# ప్రజల భద్రతకు జన సురక్ష పథకం

కర్లపాలెం జులై 1 (ఆంధ్రప్రభ) **:** ఖాతాదారులు గా ఉన్న వారికి,నూతనం గా చేరే వారికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం మీకు మీ కుటుంబానికి ఆర్థిక పరమైన భద్రత ఇస్తుంది అని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం లోని యూనియన్ బ్యాంక్ ఆవరణ లో ఎల్డిఎం శివ కృష్ణ అధ్యక్షతన,మేనేజర్ కె మానస ఆధ్వర్యం లో జనసురక్ష పథకం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ డి ఎమ్ శివ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం లో 18 నుండి 70 సంవత్సరాల వయసు వారికి సంవత్సరానికి పి ఎమ్ ఎస్ బి వై అనే పథకం రూ. 20 కె ప్రమాద బీమా 2 లక్షల వరకు అందిస్తున్నారు అని,18 నుండి 50 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ జె జె బి వై అనే పథకం సంవత్సరానికి రూ.436 కు సహజ మరణం బీమా రూ.2లక్షలు అందిస్తుంది అన్నారు. బ్యాంక్ లో ఖాతా లేని ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతా ఏర్పర్చు కోవాలన్నారు. 10 ఏళ్లపైన ఖాతా వాడక పోతే ఆ ఖాతా లోని నగదు డెఫ్ ఖాతా గా మరి నగదు ఆర్బీఐ కి ఖాతా కు జమ అవుతుంది అన్నారు.అటువంటి ఖాతాలను సరైన పత్రాలు బ్యాంక్ నందు పొందుపరిచి తిరిగి వాటిని మరల పునరుద్దరణ చేసుకోవచ్చు అన్నారు,అంతే కాకుండా ఆ నగదు కూడా ఖాతా లోకి వస్తాయి అన్నారు. కార్యక్రమం లోఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలిత కుమారి,ఎల్డిఎం శివ కృష్ణ,ఆర్సెటి డైరెక్టర్ బెనర్జీ, మేనేజర్ కె మానస, యూనియన్ బ్యాంక్ సిబ్బంది అనీషా,భాను, శ్రీనివాసరావు, జగదీష్, గోపి,స్రవంతి, సందీప్,ప్రసాద్,సి ఎఫ్ ఎల్ సిబ్బంది మమత,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు